# 3. వినాయకచవితి

Name - 

4వ తరగతి
విషయం:-తెలుగు

**జంతువుల, మనుషుల,పక్షుల,నదుల..మొదలగు వాటి పేర్లను తెలుపు పదాలను "నామవాచకాలు" అంటారు.**

**ఉదాహరణ**:- రమ, రాజేష్, మమత, జయ, హైద్రాబాద్, వరంగల్, కాకి, రామ చిలుక, గోదావరి..

**I. కింది వాక్యాలలో నామవాచక పదాలను గుర్తించి,క్లిక్ చేయండి.**

1. గోపి హైదరాబాదుకు వెళ్ళాడు.
2. కుక్క విశ్వాసం గల జంతువు.
3. గీత, రాధ, ఫాతిమా, రజియాలు సినిమాకు వెళ్ళారు.
4. గోదావరి నది తెలంగాణలో ప్రవహిస్తున్నది.

**అ) కింది వాక్యాలు చదువండి. గీత గీసిన పదాలు చూడండి.**

ఉదా: లక్ష్మి తెలివైన బాలిక. <u>ఆమె</u> రోజూ కథల పుస్తకాలు చదువుతుంది.

పై వాక్యంలో 'లక్ష్మి' నామవాచక పదం. 'ఆమె' అనే పదాన్ని లక్ష్మికి బదులుగా వాడారు. నామ వాచకానికి బదులుగా వాడే పదాలను **"సర్వనామాలు"** అంటారు.

**ఉదాహరణ**:- అతడు, ఆమె, వారు, వీరు, మనం, అది, ఇది, వాళ్ళు, వీళ్ళు....

**II. కింది వాక్యాలలో సర్వనామ పదాలను గుర్తించి,క్లిక్ చేయండి.**

1. రహీం బడికి వెళ్ళాడు. అతడు పరీక్ష రాశాడు.
2. అనిత పొలానికి వెళ్ళింది. ఆమె వరి పైరు కోసింది.
3. పిల్లి పాలు తాగింది. అది బయటికి వెళ్ళింది.
4. రవి, ఖాన్, జాన్‌లు కలిసి ఊరికి వెళ్ళారు. వాళ్ళు అక్కడ బట్టలు కొన్నారు.